RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in

సంపుటి : 13 సంచిక : 298 | బుధవారం15 ఏప్రిల్ 2026 | ఎడిటర్ : బత్తు లక్ష్మీనారాయణ, | పేజీలు :6 వెల : రూ. 5.00

Hyderabad, Vijayawada, Vishakapatnam Tirupathi, Ananthapuram,Guntur,Nellor,Ongole,kadapa, Medak, Sangareddy, Siddipet, Nalagonda, Karimnagar,

## ఉపాధి హామీ కార్మికులు

# జాగ్రత్తలు పాటించాలి

తెలంగాణ వ్యాప్తంగా ఎండలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో, తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క ప్రజలకు కీలక సూచనలు చేశారు. రాష్ట్రంలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉందని, కాబట్టి ప్రజలు అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం 11 గంటల నుంచి 3 గంటల వరకు బయటకు రావొద్దని సూచించారు. సాధ్యమైనంత వరకు పనులను ఉదయం 6 నుంచి 11 గంటల వరకు పూర్తి చేసుకోవాలన్నారు. మధ్యాహ్నం సమయంలో ఇంటివద్ద ఉండటం మంచిదని అన్నారు.

తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు రావాల్సి వస్తే తలకు టోపీ లేదా తలపాగా పెట్టుకోవాలని, శరీరాన్ని ఎండ నుంచి రక్షించుకోవాలని సూచించారు. జాగ్రత్తలు పాటించాలని లేదంటే వడదెబ్బ బారిన పడే అవకాశం ఉందని హెచ్చరించారు.ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకుని పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీలు, మండల కేంద్రాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. ఈ చలివేంద్రాలను తక్షణమే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించామని అన్నారు.

ఉపాధి హామీ కార్మికులకు మంత్రి సీతక్క సూచనలు చేశారు. వేసవి కాలంలో పనులు జరుగుతున్నందున కార్మికులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. తలపాగా ధరించడం, సమీపంలోనే తాగునీరు ఉంచుకోవడం చేయాలని అన్నారు. పని స్థలాల్లో మంచినీటి సదుపాయం తప్పనిసరి అని అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. మీ ఆరోగ్యం మీకే కాదు, ప్రభుత్వానికి కూడా ముఖ్యమే అన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకుని పనిచేయాలని అన్నారు.



## నా... మాట..!

తెలంగాణ వచ్చిందని సంబరపడిపోదామా!
తెర్లైతున్నా తెలంగాణాను చూసి బాధపడదామా!
రాజకీయాలు రాష్ట్రాన్ని కంపు పట్టిస్తున్నాయి!
అన్యాయాలు,అక్రమాలు దడ పుట్టిస్తున్నాయ్..
భూకబ్జాలు,సెటిల్మెంట్లు వర్ధిల్లుతున్నాయ్..
అధికారం కొద్దిమంది గుప్పిట్లో బంధీ అయి,
పరిపాలన అటుకేక్కుతుంది..
ఏదీ ప్రజాపాలన?
ఎక్కడ బంగారు తెలంగాణ?
దోచుకున్నోడికి....దోచుకున్నంత..
రాష్ట్రఖజానా ఖాళీ అవుతుంది..
అభివృద్ధి దివాళ తీస్తుంది..
అడిగేవాడు లేక....
నాయకుల అరాచకాలు పెట్రేగిపోతున్నాయి..
నోట్లకు ఓట్లమ్ముకున్నా వెర్రిజనం,
ఇప్పుడు ముసలి కన్నీరు కారుస్తున్నారు..
ఏ వర్గాలకు న్యాయం చేయాలేనీ,ప్రజాప్రతినిధులు
ఇప్పుడు దర్జాగా తీరుగుతున్నారు..
పసిపిల్లలను పిక్కతినే వీధి కుక్కలు,
ఖద్దార్ చొక్కాలను చూసి మౌనం వహిస్తున్నాయ్!
నిజాలు రాసే అక్షరాలు తారాజులో తూకం అవుతున్నాయ్..

**పెద్దపల్లి రాజన్న...**
Cell :9848174314

## డీలిమిటేషన్‌పై కేంద్రానికి స్టాలిన్

# ‘ఫైనల్ వార్నింగ్’

### -: వీధుల్లోకి వచ్చి పోరాడతామని హెచ్చరిక

**డీలిమిటేషన్‌పై ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటే ఊరుకోబోమన్న స్టాలిన్**
**పునర్విభజన ప్రక్రియ అశాస్త్రీయంగా ఉందని విమర్శ**
**దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాల కోసం రాజీలేని పోరాటం చేస్తామని వ్యాఖ్య**



# వైసీపీ ఫేక్ ఫ్యాక్టరీని తిప్పికొట్టాలి

### -: టీడీపీ క్యాడర్‌కు నారా లోకేశ్ దిశానిర్దేశం

**క్లస్టర్ ఇన్‌చార్జులతో నారా లోకేశ్ ‘కాఫీ కబుర్లు‘**
**పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కేడర్‌కు పిలుపు**
**ఎన్టీఆర్, చంద్రబాబు ఆశయ సాధనే లక్ష్యంగా పనిచేయాలని సూచన**
**నా రెడ్ బుక్ సమాజం కోసమైతే, జగన్ రాజారెడ్డి రాజ్యాంగం విధ్వంసం కోసమని విమర్శలు**
**కూటమి భాగస్వాములతో కలిసి పనిచేయాలని హితవు**

పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, సిద్ధాంతపరమైన పునాదులే నాయకత్వానికి అసలైన బలమని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. నాయకులు, కార్యకర్తలు పార్టీ కోసం ప్రత్యేక సమయాన్ని కేటాయించి, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జుల కోసం ఏర్పాటు చేసిన శిక్షణా తరగతుల్లో భాగంగా నిర్వహించిన ‘కాఫీ కబుర్లు‘ కార్యక్రమంలో లోకేశ్ పాల్గొని వారికి దిశానిర్దేశం చేశారు. తెలుగుజాతి ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన ఎన్టీఆర్, తెలుగువారి సత్తాను ప్రపంచానికి చాటిన చంద్రబాబు బలమైన సిద్ధాంతాలతోనే విజయాలు సాధించారని, వారిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.


2

## ప్రధాని నరేంద్రమోదీకి

# సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ లేఖ

**మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతిస్తున్నట్లు వెల్లడి**
**నియోజకవర్గాల పునర్విభజన బిల్లును మహిళా బిల్లుతో కలపవద్దని విజ్ఞప్తి**
**దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా చూడాలని సూచన**


2



# ఈ విషయంలో మనమంతా ఏకమవుదాం

లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక చర్యలు చేపట్టారు. జనాభా ప్రాతిపదికన ఈ ప్రక్రియ చేపడితే దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయని ఆందోళన వ్యక్తం చేస్తూ, ఐక్య పోరాటానికి పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్, కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌లకు ఆయన లేఖలు రాశారు. ఈ అంశంపై దక్షిణాది రాష్ట్రాలన్నీ కలిసికట్టుగా ఉండాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పారు.లోక్‌సభ సీట్ల సర్దుబాటును దక్షిణాది రాష్ట్రాల రాజకీయ హక్కులపై జరుగుతున్న దాడిగా రేవంత్ రెడ్డి అభివర్ణించారు. “దక్షిణాదిపై జరుగుతున్న ఈ దాడిని ఎదుర్కోవడానికి మనమంతా ఏకం కావాలి. ఢిల్లీలో మన గొంతుకను కాపాడుకోవాలి“ అని తన లేఖలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను అనుసరించి జనాభా నియంత్రణను విజయవంతంగా అమలు చేసినందుకు దక్షిణాది రాష్ట్రాలకు బహుమతికి బదులుగా శిక్షపడుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల పార్లమెంటులో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిథ్యం తగ్గి, రాజకీయంగా ప్రాబల్యం కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ఈ ప్రమాదాన్ని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ అందరికంటే ముందుగానే గుర్తించారని రేవంత్ రెడ్డి ప్రశంసించారు. గత సంవత్సరం మార్చిలోనే చెన్నైలో దక్షిణాది రాష్ట్రాల నేతలతో సమావేశం నిర్వహించారని గుర్తుచేశారు. ఇప్పుడు ఆ స్ఫూర్తితో అందరూ కలిసి ముందుకు సాగాలని కోరారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన సిద్ధాంతాలను గుర్తుచేస్తూ “చైతన్యవంతులను చేయండి, ఆందోళన చేయండి, సంఘటితం కండి“ అనే నినాదాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.“దక్షిణ భారతదేశానికి అత్యంత కీలకమైన ఈ విషయంలో మనమంతా ఏకం కావాలని ఈ లేఖ రాస్తున్నాను. రాజకీయ హక్కులపై జరుగుతున్న ఈ దాడిని మనం ఎదిరించి, ఢిల్లీలో మన గొంతుకను కాపాడుకోవాలి“ అంటూ లేఖలో పేర్కొన్నారు. ఈ తీవ్రమైన సమస్యపై అందరూ కలిసి ముందుకు సాగాలని, ఐక్యంగా కవాతు చేద్దామని రేవంత్ తన లేఖను ముగించారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
బుధవారం
15 ఏప్రిల్ 2026

# అమరావతిలో దేశపు తొలి స్వదేశీ క్వాంటం కంప్యూటర్ల ఆవిష్కరణ

**దేశానికి అమరావతి క్వాంటం కానుక**

"ఈ రోజు చాలా ప్రత్యేకమైనది. ఒకవైపు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి, మరోవైపు ప్రపంచ క్వాంటం దినోత్సవం. విజ్ఞానం ద్వారా సాధికారత సాధ్యమని అంబేద్కర్ చూపిన మార్గంలో పయనిస్తూ, రాజ్యాంగం నుంచి క్వాంటం వరకు భారత్ ప్రగతి సాధిస్తోందనడానికి ఇదే నిదర్శనం" అని చంద్రబాబు అన్నారు. అమరావతి 1ా ను ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో, అమరావతి 1ు ను మేధా టవర్స్‌లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇవి కేవలం కంప్యూటర్లు కావని, క్వాంటం హార్డ్‌వేర్‌ను వాస్తవ పరిస్థితుల్లో పరీక్షించడానికి, ధ్రువీకరించడానికి వీలు కల్పించే పూర్తిస్థాయి టెస్ట్‌బెడ్‌లు అని వివరించారు.

ఇప్పటివరకు పరిమితంగా ఉన్న క్వాంటం హార్డ్‌వేర్ యాక్సెస్, ఈ సౌకర్యాలతో పరిశోధకులు, స్టార్టప్‌లకు అందుబాటులోకి వస్తుందని ఆయన తెలిపారు. "పార్లమెంటు అమరావతిని ఏకైక రాజధానిగా గుర్తించి మాపై నమ్మకం ఉంచింది. ఈ రోజు, ఈ రాజధాని నుంచే దేశానికి ఈ క్వాంటం సౌకర్యాలను కానుకగా అందిస్తున్నందుకు గర్వంగా ఉంది," అని చంద్రబాబు పేర్కొన్నారు.

**సిలికాన్ వ్యాలీ నుంచి క్వాంటం వ్యాలీకి**

భవిష్యత్తు క్వాంటం కంప్యూటింగ్‌దేనని నొక్కిచెప్పిన చంద్రబాబు, ఈ సాంకేతికతను అభివృద్ధి చేసే దేశాలే ప్రపంచాన్ని శాసిస్తాయని అన్నారు. "నిన్నటి వరకు టెక్నాలజీ ఆవిష్కరణల కోసం అందరూ సిలికాన్ వ్యాలీ వైపు చూసేవారు. కానీ నేటి నుంచి, ఎవరైనా తమ ఆవిష్కరణలను ప్రారంభించాలన్నా, పరీక్షించాలన్నా అమరావతిలోని క్వాంటం వ్యాలీకి రావాలి. అమెరికాకు సిలికాన్ వ్యాలీ ఉంటే, భారతదేశానికి అమరావతిలో క్వాంటం వ్యాలీ ఉంటుంది" అని ఆయన ఉద్ఘాటించారు.

అమరావతి కేవలం ఒక నగరం కాదని, ఇంద్రుడి నివాసమైన అమరావతి పేరుతో అత్యుత్తమ భవిష్యత్ నగరంగా దీనిని నిర్మిస్తామని పునరుద్ఘాటించారు. కాలుష్యరహిత, హరిత ఇంధన ఆధారిత, అత్యుత్తమ జీవన ప్రమాణాలున్న నగరంగా అమరావతి రూపుదిద్దుకుంటుందని తెలిపారు.

**'ఆత్మనిర్భర్' భారత్ దిశగా కీలక ముందడుగు**

ఈ క్వాంటం వ్యవస్థల రూపకల్పన పూర్తిగా దేశీయ సరఫరా గొలుసుతో జరగడం ఒక చారిత్రక మైలురాయి అని చంద్రబాబు అభివర్ణించారు. ఇది కేవలం శాస్త్రీయ విజయం మాత్రమే కాదని, జాతీయ సామర్థ్యానికి ప్రతీక అని అన్నారు. "మనం ఆధారపడటం నుంచి ఆత్మనిర్భర సామర్థ్యం వైపు, భాగస్వామ్యం నుంచి నాయకత్వం వైపు పయనిస్తున్నాం," అని తెలిపారు. ఈ బృహత్తర కార్యక్రమంలో టీఐఎఫ్ఆర్ ముంబై, ఐఐఎస్‌సీ బెంగళూరు, డీఆర్‌డీఓ, అంబర్ ఎంటర్‌ప్రైజెస్, క్యూబిట్ ఫోర్స్ వంటి అనేక జాతీయ సంస్థల భాగస్వామ్యాన్ని ఆయన ప్రశంసించారు. ఢిల్లీ నుంచి ముంబై, బెంగళూరు నుంచి అమరావతి వరకు వివిధ సంస్థలు ఒకే లక్ష్యంతో పనిచేసి దీనిని సాకారం చేశాయని కొనియాడారు.

**ప్రధాని మోదీ దార్శనికత.. టెలికం స్ఫూర్తి**

టెక్నాలజీని అర్థం చేసుకుని, ప్రోత్సహించే నాయకుడు సరైన సమయంలో ఉండటం దేశ అదృష్టమని, ప్రధాని నరేంద్ర మోదీ ఆ కోవకు చెందిన వారని చంద్రబాబు ప్రశంసించారు. "నా రాజకీయ జీవితంలో టెక్నాలజీని ఇంతలా అర్థం చేసుకున్న నాయకుడిని చూడలేదు. క్వాంటం మిషన్, సెమీకండక్టర్ మిషన్ వంటివి ఆయన దార్శనికత వల్లే సాధ్యమయ్యాయి" అని అన్నారు. గతంలో వాజ్‌పేయి హయాంలో టెలికం రంగంలో తీసుకువచ్చిన సంస్కరణల వల్ల దేశంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని, అదే స్ఫూర్తితో నేడు మోదీ నాయకత్వంలో బీఎస్ఎన్ఎల్, టాటా, తేజస్, ఐఐటీ మద్రాస్ కలిసి స్వదేశీ 4జీ టెక్నాలజీని అభివృద్ధి చేశాయని గుర్తుచేశారు.

ఏపీలో డీప్ టెక్నాలజీ పర్యావరణ వ్యవస్థ

క్వాంటం వ్యాలీతో పాటు రాష్ట్రంలో విస్తృతమైన డీప్ టెక్నాలజీ పర్యావరణ వ్యవస్థను నిర్మిస్తున్నట్లు చంద్రబాబు వివరించారు. "వికసిత్ భారత్ 2047కు ప్రధాని పిలుపునిస్తే, మేము 'స్వర్ణాంధ్ర 2047' లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాం. అందులో డీప్ టెక్నాలజీ కీలకమైన అంశం" అని అన్నారు.

తిరుపతిలో స్పేస్ సిటీ, విశాఖపట్నంలో మెడ్‌టెక్ సిటీ, అనంతపురంలో ఏరోస్పేస్ సిటీ, రాష్ట్రవ్యాప్తంగా గ్రీన్ హైడ్రోజన్ హబ్‌లు, కోపర్తి, అనంతపురంలో సెమీకండక్టర్, ఎలక్ట్రానిక్ హబ్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. విశాఖపట్నంలో త్వరలో ప్రారంభం కానున్న గూగుల్ ఏఐ, క్లౌడ్ క్యాంపస్ రాష్ట్ర డిజిటల్ ఆశయాలకు నిదర్శనమని పేర్కొన్నారు.

**యువత, పరిశోధకులకు ముఖ్యమంత్రి పిలుపు**

ఈ సాంకేతిక విప్లవంలో యువత కీలక పాత్ర పోషించాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. ఇప్పటికే రాష్ట్రంలోని లక్షలాది మంది విద్యార్థులు క్వాంటం కోర్సులపై ఆసక్తి చూపడం శుభపరిణామమని అన్నారు. "ఐబీఎం, వైజర్, ఐఐటీ చెన్నై సహకారంతో రాష్ట్రంలోని 4.5 లక్షల మంది యువతకు క్వాంటం, ఏఐ, డీప్ టెక్నాలజీస్‌లో నైపుణ్య శిక్షణ ఇవ్వడమే మా లక్ష్యం" అని ప్రకటించారు.

కేవలం 6 నెలల్లోనే శాస్త్రవేత్తలు ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్‌ను సిద్ధం చేశారని అభినందించారు. "ఇది ఆరంభం మాత్రమే. దీనిని మరింత ఉన్నత స్థాయికి తీసుకువెళ్లాలి. వేగవంతం చేయాలి. త్వరలో రాష్ట్రానికి రానున్న ఐబీఎం క్వాంటం కంప్యూటర్ కంటే ముందే, అమరావతిలో తయారైన కంప్యూటర్‌ను సిద్ధం చేయాలి" అని శాస్త్రవేత్తలకు ఆయన సవాలు విసిరారు.

విజ్ఞానం నుంచి క్వాంటం వరకు.. చారిత్రక రోజు

క్వాంటం టెక్నాలజీ ఔషధాల ఆవిష్కరణ, వాతావరణ అంచనాలు, సురక్షితమైన కమ్యూనికేషన్లు, ఆర్థిక భద్రత, రక్షణ రంగం వంటి అనేక రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తుందని చంద్రబాబు వివరించారు. దీనివల్ల శాస్త్రవేత్తలకే కాకుండా హార్డ్‌వేర్ ఇంజనీర్లు, సాఫ్ట్‌వేర్ డెవలపర్లు, సాంకేతిక నిపుణులకు భారీగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు.

ఎన్నో ఏళ్లుగా హార్డ్‌వేర్, ఉత్పత్తుల రంగంలో భారత్ వెనుకబడిందని, కానీ ఐటీ రంగంలో మన సత్తా చాటామని గుర్తుచేశారు. ఇప్పుడు క్వాంటం టెక్నాలజీ మనకు మరో సువర్ణావకాశాన్ని ఇచ్చిందని, దీనిని అందిపుచ్చుకుని టెక్నాలజీ వినియోగదారుల నుంచి ఉత్పత్తిదారులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ మహా యజ్ఞానికి సహకరించిన ప్రతి శాస్త్రవేత్తకు, సంస్థకు, స్టార్టప్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## నన్ను నమ్మండి... ఇవి మోసపూరితమైనవి కావు:

తమ పార్టీ పూర్తిస్థాయి ఎన్నికల మేనిఫెస్టోను ఏప్రిల్ 16న పుస్తక రూపంలో విడుదల చేస్తామని వెల్లడించారు. అయితే, అంతకంటే ముందే ప్రజల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించే లక్ష్యంతో కొన్ని "ప్రాధాన్యత హామీలను" ఆయన ప్రజల ముందుంచారు. ముఖ్యంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న చేనేత రంగానికి అండగా నిలుస్తామని భరోసా ఇచ్చిన విజయ్, ఈ రంగానికి పలు కీలక హామీలు ప్రకటించారు. చేనేత కార్మికులు తమ ఉత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్లలో నేరుగా విక్రయించుకునేందుకు ప్రత్యేకంగా ఒక ఈ-కామర్స్ బ్రాండ్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. చేనేత మగ్గాలు లేదా పవర్‌లూమ్‌లు ఉన్న ప్రతి కుటుంబానికి, పెరుగుతున్న ముడిసరుకుల ధరలు, విద్యుత్ సవాళ్లను అధిగమించేందుకు ఏటా రూ. 30,000 ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. చేనేత యూనిట్లకు 500 యూనిట్ల వరకు, పవర్‌లూమ్‌లకు 1,500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందిస్తామన్నారు. ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించేందుకు నూలు, రంగులపై 50 శాతం సబ్సిడీ ఇస్తామని ప్రకటించారు. ప్రతి చేనేత కార్మికుడికి రూ. 10 లక్షల జీవిత బీమా కవరేజీ కల్పిస్తామన్నారు. చేనేత కార్మికుల నెలవారీ పింఛనును రూ. 3,000కు పెంచుతామని హామీ ఇచ్చారు. చిన్న పరిశ్రమలపై విద్యుత్ టారిఫ్‌ల భారాన్ని కూడా తగ్గిస్తామని విజయ్ హామీ ఇచ్చారు. ఎంఎస్ఎంఈల కోసం పీక్-అవర్ విద్యుత్ ఛార్జీలను తాత్కాలికంగా నిలిపివేస్తామని, టెక్స్‌టైల్ రంగ పునరుద్ధరణకు మద్దతుగా ఐదేళ్లపాటు 100% విద్యుత్ పన్ను మినహాయింపు ఇస్తామని ప్రకటించారు. వ్యవసాయ రంగంపై దృష్టి సారిస్తూ, ఐదెకరాల లోపు భూమి ఉన్న రైతులకు పూర్తిస్థాయిలో వ్యవసాయ రుణాలను మాఫీ చేస్తామని విజయ్ హామీ ఇచ్చారు. అంతకంటే ఎక్కువ భూమి ఉన్న రైతులకు 50 శాతం రుణమాఫీ వర్తిస్తుందని తెలిపారు. వరి సేకరణ ధరను క్వింటాల్‌కు రూ. 3,500కు, చెరకు ధరను టన్నుకు రూ. 4,500కు పెంచుతామన్నారు. ప్రతి రైతు కుటుంబానికి ఏటా రూ. 10,000 ఆర్థిక సాయం అందిస్తామని కూడా వాగ్దానం చేశారు. పరిపాలనాపరమైన హామీలను కూడా విజయ్ ప్రకటించారు. ప్రభుత్వ ఉద్యోగుల కోసం పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్) పునరుద్ధరించే అంశాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఐదేళ్లకు పైగా సర్వీసులో ఉన్న తాత్కాలిక సిబ్బందిని పర్మినెంట్ చేస్తామన్నారు. పోలీసు శాఖలో ప్రమోషన్లలో అవినీతిని నిర్మూలించి, పారదర్శక బదిలీలు చేపడతామని స్పష్టం చేశారు. పోలీసు సిబ్బందికి జీతాల పెంపు, సంక్షేమ ఆసుపత్రులు, మహిళా అధికారులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. తన హామీలన్నీ నిజాయతీతో కూడినవని, మోసపూరితమైనవి కావని ప్రజలు తనను నమ్మాలని విజయ్ కోరారు. తమిళనాడు రాజకీయాల్లో ఒక "విజిల్ విప్లవం" తీసుకురావడానికి తనకు మద్దతివ్వాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

## ప్రధాని నరేంద్రమోదీకి సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ లేఖ

లోక్ సభ నియోజకవర్గాల పెంపు, మహిళా రిజర్వేషన్ బిల్లులపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. లోక్ సభ నియోజకవర్గాల పెంపుపై అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని సూచించారు. మహిళా రిజర్వేషన్ బిల్లుతో నియోజకవర్గాల పునర్విభజనను ముడిపెట్టవద్దని కోరారు. ఈ లేఖలో ఆయన మూడు అంశాలను ప్రస్తావించారు. మహిళా బిల్లుకు సంపూర్ణ మద్దతు పలుకుతున్నట్లు తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలకు, చిన్నరాష్ట్రాలకు అన్యాయం జరిగేలా నియోజకవర్గాల పెంపు ఉందంటూ అభ్యంతరం వ్యక్తం చేశారు. చివరగా మహిళా బిల్లుకు, పునర్విభజన బిల్లుకు లంకె పెట్టవద్దని కోరారు. లోక్ సభ నియోజకవర్గాల పునర్విభజన బిల్లు ద్వారా దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా చూడాలని కోరారు. నియోజకవర్గాల పెంపు వంటి కీలక నిర్ణయాలు తీసుకునే ముందు అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. ఇందుకు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని అన్నారు. జనాభా ప్రాతిపదికన మాత్రమే నియోజకవర్గాల పునర్విభజన చేపడితే జనాభా నియంత్రణను సమర్థవంతంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయని అన్నారు. అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలకు పార్లమెంటులో ప్రాతినిధ్యం తగ్గకుండా చూడాలని ప్రధానిని కోరారు.

## వైసీపీ ఫేక్ ఫ్యాక్టరీని తిప్పికొట్టాలి

ఏ ఆత్మ చెప్పిందో గానీ...!

గత వైసీపీ పాలనలో జరిగిన దమనకాండను లోకేశ్ గుర్తుచేశారు. "దేవాలయంలాంటి టీడీపీ కార్యాలయంపై, చంద్రబాబు గారి ఇంటిపై దాడులు చేశారు. అమర్నాథ్ గౌడ్, అబ్దుల్ సలాం, తోట చంద్రయ్య వంటి వారిని వెంటాడి చంపారు. డాక్టర్ సుధాకర్, కోడెల శివప్రసాద్, చిన్నారి మిస్బా మరణానికి కారణమయ్యారు. అధికారంలో ఉన్నప్పుడు విధ్వంసం, దాడులు, హత్యలు, అవినీతితో రాష్ట్రాన్ని నాశనం చేసిన జగన్, ఇప్పుడు అధికారం కోల్పోయి కూటమి ప్రభుత్వంపై విష ప్రచారానికి దిగుతున్నారు. వైసీపీ ఫేక్ ఫ్యాక్టరీ నుంచి వచ్చే అసత్యాలను ఐక్యంగా తిప్పికొట్టాలి. నా రెడ్ బుక్ సమాజ హితం కోసమైతే, రాజారెడ్డి రాజ్యాంగంతో జగన్ సమాజాన్ని నాశనం చేయాలనుకున్నారు. ఏ ఆత్మ చెప్పిందో కానీ, 'మావిగన్' అంటూ కలవరిస్తున్నారు" అని లోకేశ్ తీవ్రస్థాయిలో విమర్శించారు.

ఆరు సిద్ధాంతాలను గ్రామస్థాయికి చేర్చాలి

ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు, వాటి వెనుక ఉన్న పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు వివరించడం అత్యంత కీలకమని లోకేశ్ స్పష్టం చేశారు. "కార్యకర్తల మధ్య ఐక్యత, క్రమశిక్షణ పార్టీని మరింత బలోపేతం చేస్తాయి. సిద్ధాంతాలపై ఆధారపడి ప్రజల్లో విశ్వాసం పెంచుకుంటేనే దీర్ఘకాలిక రాజకీయ విజయాలు సాధ్యమవుతాయి. ఎన్ని పనులున్నా ముఖ్యమంత్రి గారు, నేను ప్రతి వారం పార్టీ కార్యాలయంలో గడుపుతూ ప్రజా సమస్యలు తెలుసుకుంటున్నాం. అదేవిధంగా ప్రతి కార్యకర్త కూడా పార్టీ కోసం కొంత సమయం కేటాయించాలి. పార్టీ రూపొందించిన ఆరు ముఖ్య సిద్ధాంతాలను గ్రామ స్థాయి వరకు తీసుకెళ్లి ప్రజల్లో చైతన్యం కల్పించాలి" అని ఆయన వివరించారు.

కూటమి ధర్మాన్ని పాటిద్దాం

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఉండటం వల్లే అమరావతికి చట్టబద్ధత, విశాఖ ఉక్కు పరిరక్షణ, ప్రత్యేక నిధుల సాధన వంటివి సాధ్యమవుతున్నాయని లోకేశ్ తెలిపారు. నాయకులంతా పొత్తు ధర్మాన్ని పాటిస్తూ జనసేన, బీజేపీ నేతలతో కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. "కుటుంబంలో సభ్యుల మధ్య విభేదాలు వస్తే ఎలా కూర్చుని మాట్లాడుకుంటామో, అలాగే కూటమి నేతలు కూడా ఒక కుటుంబంలా భావించి ఏవైనా సమస్యలుంటే చర్చించుకుని పరిష్కరించుకోవాలి" అని ఆయన హితవు పలికారు. 'మై టీడీపీ' యాప్ ద్వారా కార్యకర్తలు తమ కార్యకలాపాలను నమోదు చేయాలని, ప్రతి ఒక్కరి పనితీరును అధినేత పర్యవేక్షిస్తున్నారని, కష్టపడిన వారికి తగిన గుర్తింపు లభిస్తుందని భరోసా ఇచ్చారు.

## ప్రజాస్వామ్య ప్రస్థానానికి మార్గదర్శి డా.బీ.ఆర్. అంబేద్కర్:..

### -ఎంపీటీసీ కరకా వెంకట రమన



డొంకరాయి

డొంకరాయి గ్రామం లో భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు స్థానిక అంబేద్కర్ సేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా స్థానిక ఎంపీటీసీ కరకా వెంకటరమణ హాజరయ్యారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతు, అసమానతలు లేని సమాజం కోసం అనునిత్యం తపించిన మహానేత అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అతిథిలుగా హాజరైన ఎపిజెన్ కో డివిజనల్ ఇంజినీర్. డి భాస్కరరావు , ఏ ఈ ఈఈ లు, ఏ ఈ, ఎస్సై లు మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనలు ఆచరణలో పెట్టడమే వారికి మనం అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. కమిటీ సభ్యులు మద్దెల యాకోబు,జోగారావు, శంకర్, వేణు ఈ సందర్భన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రాంబాబు, రామకృష్ణ, రామన్న దొర,బాలుదొర, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, స్థానిక విద్యార్థులు, వివిధ సంఘాల ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## డీలిమిటేషన్‌పై కేంద్రానికి స్టాలిన్ 'ఫైనల్ వార్నింగ్'

తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) అంశంపై కేంద్ర ప్రభుత్వానికి కఠిన హెచ్చరికలు జారీ చేశారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ఒక వీడియోను విడుదల చేస్తూ, దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాల కోసం రాజీలేని పోరాటం చేస్తామని ప్రకటించారు. డీలిమిటేషన్‌పై ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటే తమిళనాడు చూస్తూ ఊరుకోదని, ఇది బెదిరింపు కాదని, కేంద్రానికి తన 'ఫైనల్ వార్నింగ్' అని స్టాలిన్ హెచ్చరించారు. అవసరమైతే రాష్ట్రంలోని ప్రతి కుటుంబం వీధుల్లోకి వచ్చి పోరాడుతుందని, ఈ పోరాటంలో ప్రజలే గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. కేంద్రం చేపట్టబోయే నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ అశాస్త్రీయంగా ఉందని, దీనిని తాము మొదటి నుంచి వ్యతిరేకిస్తున్నామని స్టాలిన్ స్పష్టం చేశారు. ఈ అంశంపై ఇప్పటికే చెన్నైలో ప్రభావిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, రాజకీయ పార్టీలతో సంయుక్త కార్యాచరణ కమిటీ సమావేశాన్ని నిర్వహించినట్లు తెలిపారు. పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరగదని ప్రధాని మోదీ పార్లమెంటులో హామీ ఇవ్వాలని తాము డిమాండ్ చేసినా, ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదని మండిపడ్డారు. ఈ విషయంపై చర్చించేందుకు అపాయింట్‌మెంట్ కోరినా కేంద్రం పట్టించుకోలేదని ఆరోపించారు

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in



# ఘనంగా రాజుపేట లో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

మంగపేట :ములుగు జిల్లా మంగపేట మండలం రాజుపేట గ్రామంలో మంగళవారం రోజున అంబేద్కర్ యువజన సంఘం రిజిస్ట్రేషన్ 1033/77 రాష్ట్ర సిహెచ్ అవిలయ్య, నాగరాజు అధ్యక్షు కార్యదర్శి ల ఆదేశాల మేరకు గ్రామ కమిటీ అధ్యక్షులు తంబ్బి ఆధ్వర్యంలో 135వ అంబేద్కర్ జయంతి ఘనంగా జరుకోవడం జరిగింది.
అనంతరం రాష్ట్ర జిల్లా మండల కమిటీ నాయకులు హాజరైనారు అంతరాలు లేని భారతీయ సమాజం కోసం పరితపించి భారత రాజ్యాంగ రూపకల్పన చేసిన బహుముఖ ప్రజ్ఞశాలి భారతరత్న డా, బాబా సాహెబ్ అంబెద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుని సేవలను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పిస్తున్నాము. అంబెద్కర్ జయంతి సందర్భంగా మన భద్రాద్రి క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి ముఖ్యధితిగా అంబెద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు చిట్టిమల్ల సమ్మయ్య, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి దిగొండ కాంతారావు, జిల్లా నాయకులు కర్రీ శ్యాంబాబు హాజరై మాట్లాడుతు.కులం ముళ్లకంచెలను తన మేధస్సుతో తెంచిన సాహసి అంబేద్కర్ మంచినీటి చెరువులో మనుషుల హక్కుల కోసం చరిత్ర పుటల్లో మహద్ సత్యాగ్రహమై గర్జించిన సింహం బడుగు బలహీన వర్గాల గుండెల్లో ఆత్మవిశ్వాసపు దీపం నిమ్న జాతుల బతుకుల్లో నిలిచిన వెన్నెల రూపం వేల ఏళ్ల అన్యాయానికి ముగింపు పలుకుతూ సమత, మమత, సౌభ్రాతృత్వాలే పునాదులుగా ప్రజాస్వామ్య భారతానికి దిక్సూచిని అందించిన జ్ఞాన సూర్యుడు అతడు రాసిన రాజ్యాంగం కేవలం చట్టాల పుస్తకం కాదు అది అణగారిన వర్గాల విముక్తి పత్రం మహిళల సంకెళ్లను తెంచిన హిందూ కోడ్ బిల్లు అస్త్రం చదవండి సమీకరించండి.పోరాడండి అన్న ఆయన పిలుపు ఒక మంత్రమై ప్రతిధ్వనిస్తోంది అతడు పట్టిన కలం కోట్లాది మంది తలరాతలను మార్చింది.
మనుషులంతా ఒక్కటేనని చాటిన మానవతావాది బౌద్ధం వెలుగులో శాంతిని వెతికిన కరుణామూర్తి జాతి గొలుసులతో బంధించిన సమాజానికి జ్ఞానమే ఆయుధమని నేర్పిన మహోన్నతుడు నీవు అంధకారంలో చిక్కుకున్న జనజీవితాలకు విద్యా దీపం వెలిగించిన దివ్యజ్యోతి నీవు చిన్నతనంలో చవిచూసిన అవమానాల్ని చైతన్యంగా మార్చి చరిత్రగా రాసిన శిల్పి నీవు నీ కలం కేవలం అక్షరాలు రాయలేదు అది సమానత్వపు సంధ్యారాగం వినిపించింది. భారత రాజ్యాంగ రూపకర్తగా ప్రతి పౌరుని హక్కుల పునాది వేసిన ప్రణేత నీవు అన్యాయపు అంధకారాన్ని తొలగించేందుకు న్యాయసూర్యుడై ఉదయించినావు



బడుగు బలహీన వర్గాల గుండెల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపిన మహోన్నతుడు విద్య పొందు, పోరాడు, సంఘటితమవు అని జీవితానికి దారి చూపిన మార్గదర్శి నీవు అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు గుగ్గిళ్ల సురేష్, ప్రధానకార్యదర్శి జానపట్ల జయరాజు,గాదె శ్రీనివాస చారి, మంచాల నాగేంద్రబాబు, కర్రీ శ్రీను, జైభీమ్ రామ్మోహన్, నిమ్మగడ్డ ప్రవీణ్, పూసల నర్సింహారావు,స్నేహ కుమార్, చెన్నూరి సాంబయ్య గూడపు ప్రశాంత్, కర్రీ వెంకటేష్, కర్రీ అఖిల్, అంబేద్కర్ అభ్యుదయవాదులు తదితరులు పాలుగోన్నారు.

# ఘనంగా అంబేద్కర్ విగ్రహావిష్కరణ

పాపన్నపేట,
మండల కేంద్రం పాపన్నపేటలో మంగళవారం అంబేద్కర్ విగ్రహావిష్కరణ,జయంతి కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. గ్రామంలో ద్విచక్ర వాహనాలపై ర్యాలీ చేపట్టారు.ఈకార్యక్రమానికి మెదక్ మాజీ ఎమ్మెల్యే,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మైనంపల్లి హన్మంత్ రావు హాజరై నూతన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. జై భీమ్ .. జై అంబేద్కర్ నినాదాలతో సంస్థాన్ పాపన్నపేట మారుమోగింది. తహశీల్దార్ కార్యాలయం సమీపన ఈ వేడుక కన్నుల పండువగా సాగింది. గ్రామ సర్పంచ్ పావని నరేందర్ గౌడ్,మాజీ ప్రజాప్రతినిధులు గురుమూర్తి గౌడ్,ఆకుల శ్రీనివాస్,కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి,అధికార ప్రతినిధి శెట్టి శ్రీకాంత్,సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు నీరుడి వెంకటేశం,సర్పంచులు దండెం సుశీల దుర్గయ్య,శ్రీను,అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు .. దన్ బాబు,బాచారం బాబు,ఎర్రోళ్ల రాజు,ప్రశాంత్,నీరుడి ప్రదీప్ కుమార్,హరీష్,కుంటిగారి శివ,రాజు తదితరులు పాల్గొన్నారు



# పోచారంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



ఘట్కేసం
ఘట్కేసర్ సర్కిల్ పోచారం డివిజన్ పరిధిలో అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోచారంలో జరిగిన కార్యక్రమంలో స్థానిక నాయకులు బద్దం జగన్ మోహన్ రెడ్డి, బద్దం నర్సింహా రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే ఈరోజు భారతదేశం ఆదర్శ దేశంగా నిలుస్తోందని పేర్కొన్నారు. అంబేద్కర్ దళితులకు మాత్రమే కాకుండా సమాజంలోని ప్రతి వర్గానికి స్ఫూర్తి ప్రదాత అని, కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆకిటి బాల్ రెడ్డి , యుగేందర్ రెడ్డి , సంఘం ప్రెసిడెంట్ టి నరేష్, వైస్ ప్రెసిడెంట్ రామచందర్, హరి బాబు , కోశాధికారి శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో అమాత్యుల పూజలు







కీసర
ఏప్రిల్ 14. చీర్యాలలో కొలువైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం 18వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మూడవ రోజు అయిన మంగళవారం ఘనంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించారు. అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవం అశేష భక్తుల మధ్య కొనసాగింది. ఆలయ సాంప్రదాయ ప్రకారం స్వామివారికి ముత్యాల తలంబ్రాలు పట్టు వస్త్రాలు సమర్పించిన ఆలయ ఫౌండర్, చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ. ఈ బ్రహ్మోత్సవాల్లో ఉదయం నవ కళాశాభిషేకం ,శ్రీ సుదర్శన నారసింహ హోమం ,స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవం వేద పండితుల మంత్రోచ్ఛరణ తో ఆలయ ఫౌండర్, చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ చేతులమీదుగా ఈ కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది.
స్వామివారిని దర్శించుకున్న అమాత్యులు...
బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారి తిరుకళ్యాణ మహోత్సవంలో తెలంగాణ రాష్ట్ర స్పెషల్ చీఫ్ సెక్రటరీ, విద్యుత్ శాఖ అధికారి ఐన ఐఏఎస్ అధికారి నవీన్ మిట్టల్ పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ లు పాల్గొని స్వామి వారికి పట్టి వస్త్రాలు సమర్పించి భక్తిశ్రద్ధలతో ఘనంగా పూజలు నిర్వహించారు. స్వామివారి సేవలో పాల్గొన్న అమాద్యులకు ఆలయ ఫౌండర్, చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ వేదపండితుల తో కలిసి పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామివారి శేష వస్త్రాలు తీర్థప్రసాదాలతో ఘనంగా ఆశీర్వదించారు.
ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త శ్రీహరి గౌడ్, అశేష భక్తులు పాల్గొన్నారు. ఈ బ్రహ్మోత్సవాల సందర్భంగా యువతి, యువకులు పాల్గొని నిర్వహించిన స్వామివారి సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి

# మోమిన్ కలాన్‌లో మిన్నంటిన అంబేద్కర్ జయంతి వేడుకలు

బాలాపూర్,
రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు బాలాపూర్ మండలం మోమిన్ కలాన్ గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. గ్రామ ప్రజలు, యువత, మరియు దళిత సంఘాల నాయకులు కలిసి ఈ వేడుకలను ఒక పండుగలా జరుపుకున్నారు.
ఘనంగా నివాళులు.. నీలం జెండాల రెపరెపలు
ఉదయం నుంచే గ్రామం మొత్తం నీలం జెండాలతో నిండిపోయి పండుగ వాతావరణం సంతరించుకుంది. అంబేద్కర్ విగ్రహానికి గ్రామ పెద్దలు, యువకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన ర్యాలీలో యువత చేసిన నినాదాలు గర్జనలా మారుమోగాయి. సామాజిక సమానత్వం, న్యాయం కోసం అంబేద్కర్ చేసిన కృషిని ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు.
ఆశయ సాధనే లక్ష్యం..
అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్తామని గ్రామస్థులు ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.
నాయకుల ప్రసంగం: “విద్య, ఐక్యత, పోరాటం ద్వారానే సామాజిక మార్పు సాధ్యమవుతుందని అంబేద్కర్ గారు చెప్పారు. ఆయన చూపిన బాటలో నడవడం మనందరి బాధ్యత“ అని వక్తలు పేర్కొన్నారు.
సేవా కార్యక్రమాలు – అన్నదానం
జయంతిని పురస్కరించుకుని గ్రామంలో భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పెద్దలు, మహిళలు, యువత పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.




ఈ వేడుకలను దిగ్విజయంగా నిర్వహించిన కమిటీ సభ్యులను గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమం మోమిన్ కలాన్ గ్రామంలో గొప్ప సామాజిక చైతన్యానికి మరియు ఐక్యతకు నిదర్శనంగా నిలిచింది

# డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆలోచనలు అందరికీ ఆదర్శనీయం తోటకూర వజ్రేష్ యాదవ్



ఘట్కేసం
ఘట్కేసర్ సర్కిల్ లోని అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు . ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి డివిజన్ డిప్యూటీ కమిషనర్ వాణి మేడ్చల్మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్ , కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లి పావని జంగయ్య యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు.అనంతరం వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆలోచనలు, సిద్ధాంతాలు సమాజంలోని ప్రతి వర్గానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. రాజ్యాంగం ద్వారా బడుగు, బలహీన వర్గాలకు సమాన హక్కులు కల్పించిన మహానీయుడిగా ఆయనను కొనియాడారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మేకల దాస్ ప్రధాన కార్యదర్శి ఇర్రీటం శ్రీనివాస్, సింగిరెడ్డి రాంరెడ్డి, మాజీ కౌన్సిలర్ కడపల మల్లేష్, మామిళ్ళ ముత్యాల యాదవ్, కాలేరు రామోజీ కొంతమ్ అంజిరెడ్డి, ఖయ్యూం, సురేష్ నాయక్, బండారి రాందాస్, కడపోల్ల బిక్షపతి, కట్కూరి నర్సింగరావు, రహమాన్, బొక్క సత్తిరెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు అంబేద్కర్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# సిబిఐటి లో పోష్ పైన అవగాహన కార్యక్రమం

హైదరాబాద్ (
చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో గల చైతన్య సురక్ష మహిళల భద్రత క్లబ్ ద్వారా, అంతర్గత ఫిర్యాదుల కమిటీ (ఐసిసి)సహకారంతో, “ షీల్డ్ 2026” పేరుతో అవగాహన కార్యక్రమాన్ని ఏప్రిల్ 16న కళాశాల అసెంబ్లీ హాల్లో నిర్వహించనుంది.
“షీల్డ్ – పోష్ చట్టం ద్వారా సామరస్యం, సమగ్రత, సాధికారత, చట్టపరమైన అవగాహన & గౌరవాన్ని బలోపేతం చేయడం” అనే థీమ్ నిర్వహించబడుతున్న ఈ కార్యక్రమం, విద్యార్థులు, అధ్యాపకులు మరియు సిబ్బందికి పోష్ చట్టం (2013), మహిళల భద్రత, చట్టపరమైన హక్కులు, ఫిర్యాదు పరిష్కార వ్యవస్థలు మరియు సంస్థ బాధ్యతలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా పెట్టుకుంది.
ఈ కార్యక్రమంలో ప్రముఖ వక్తలుగా తెలంగాణ పోలీస్ (షీ టీమ్స్ ), మహిళల భద్రత విభాగానికి చెందిన డి ఎస్ పి డీఎస్పీ శ్రీమతి సీతా రెడ్డి మరియు పోష్ చట్ట నిపుణురాలు శ్రీమతి శుచీ బజాజ్ పాల్గొని, చట్టపరమైన వ్యవస్థలు, నిరోధక చర్యలు మరియు కార్యాలయంతో పాటు సామాజిక వాతావరణంలో పాటించాల్సిన భద్రతా విధానాలపై విలువైన సూచనలు అందించనున్నారు.
కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి. వి. నరసింహులు గారు మాట్లాడుతూ, ఇటువంటి కార్యక్రమాలు సురక్షితమైన మరియు గౌరవప్రదమైన విద్యా వాతావరణాన్ని ఏర్పరచడానికి ఎంతో అవసరమని, కార్యాలయ వేధింపుల నివారణలో అవగాహన మరియు ముందస్తు చర్యల ప్రాముఖ్యతను వివరించారు.
వైస్ ప్రిన్సిపాల్ (అడ్మినిస్ట్రేషన్) ప్రొఫెసర్ పి. వి. ఆర్. రవీంద్ర రెడ్డి గారు మాట్లాడుతూ, శీల్డ్ 2026 వంటి కార్యక్రమాలు విద్యార్థులు మరియు సిబ్బందికి చట్టపరమైన హక్కులు, సంస్థలో ఉన్న వ్యవస్థలపై అవగాహన కల్పించి, భద్రత మరియు గౌరవాన్ని కాపాడటంలో సామూహిక బాధ్యతను పెంపొందిస్తాయని తెలిపారు.
వైస్ ప్రిన్సిపాల్ (అకాడెమిక్స్) & ఐ సి సి చైర్పర్సన్ ప్రొఫెసర్ కె. కృష్ణవేణి గారు మాట్లాడుతూ, విద్యా వ్యవస్థలో ౹ూూం అవగాహనను చేర్చడం ద్వారా బాధ్యతాయుతమైన మరియు నైతిక విలువలతో కూడిన విద్యార్థులను తయారు చేయవచ్చని, తద్వారా సంస్థ సంస్కృతిని మరింత బలపరుస్తుందని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమాన్ని చైతన్య సురక్ష మహిళల భద్రత క్లబ్ సమన్వయం చేస్తోంది. ఈ బృందంలో విద్యార్థి అధ్యక్షురాలు శ్రీమతి వైష్ణవి ఏ. దాస్, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లు డా. జి. విజయలక్ష్మి గారు, డా. ప్రసన్న రాణి ఆర్ గారు, మరియు ఐ సి సి సభ్యురాలు శ్రీమతి ఏ. సంగీత గారు ఉన్నారు




# ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

కీసర :
ఏప్రిల్ 14. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. నాగారంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, కీసరలో అంబేద్కర్ సంఘం సభ్యులు, సిఐటియు మండల శాఖ కన్వీనర్ బంగారు నర్సింగారావు లతోపాటు పలువురు నాయకులు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్ల భారత దేశంలో బడుగు బలహీన వర్గాల ప్రజలకు సమున్నత న్యాయం లభిస్తుందని వారు గుర్తు చేశారు.



# సామాజిక న్యాయం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానేతకు ఘన నివాళులు..





## చైర్మన్ జక్కిడి రఘువీర్ రెడ్డి

హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతిదీ ఎల్బీనగర్ సమాజంలో అణగారిన వర్గాల హక్కుల కోసం అహర్నిశలు పోరాడిన మహానుభావుడు, భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా, మన మన్సూరాబాద్ డివిజన్ మరియు లెక్చరర్స్ కాలనీ డివిజన్ పరిధిలలో జరిగిన పలు వేడుకలలో పాల్గొని, అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో కెసిఆర్ గారు లిదళితబంధు అనే పథకాన్ని ప్రవేశపెట్టి, దళితులకు 10,00,000/- రూపాయలు అందించి వారి అభ్యున్నతికి కృషి చేసారని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పథకాన్ని పూర్తిగా నిర్వీణ్యం చేసి వారికి అన్యాయం చేసిందని తెలపడం జరిగింది. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన అంబేద్కర్ గారి విగ్రహాన్ని మన హైదరాబాద్‌లో ఏర్పాటు చేసినా, కనీసం దానికి గౌరవప్రదంగా నివాళులు అర్పించలేని దయనీయ పరిస్థితిలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఆరోపించడం జరిగింది. విద్యనే ఆయుధంగా తీసుకుని సమాజంలో సమానత్వం నెలకొల్పాలని సంకల్పించిన అంబేద్కర్ గారు, దళితుల సాధికారత, మహిళల హక్కులు, సామాజిక న్యాయం కోసం చేసిన కృషి అపారమైనది. ఆయన చూపిన మార్గం నేటికీ కోట్ల మందికి స్ఫూర్తిగా నిలుస్తోంది. అలాంటి మహానేతను స్మరించుకుంటూ, ఆయన ఆశయాల సాధనలో మనమందరం కట్టుబడి ముందుకు సాగుదాం అని ప్రజలకు పిలుపునిచ్చారు

# స్టేట్ టాప్ ర్యాంక్స్ తో రెజోనెన్స్ విజయఢంకా

హనుమకొండ,తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం విడుదలైన ఇంటర్ మొదటి, రెండవ సంవత్సర ఫలితాల్లో హన్మకొండలోని రెజోనెన్స్ విద్యాసంస్థలలో ఇంటర్ ఎంపీసీ మొదటి సంవత్సరంకు చెందిన పొన్నాల వరుణ్ 468, కంపెల్లి తనుశ్రీ 468, దొనికెల సహస్ర 468 మార్కులు సాధించి ఏకంగా స్టేట్ సెకండ్ ర్యాంక్స్ సొంతంచేసుకున్నారు. అదేవిధంగా బైపీసీ మొదటి సంవత్సరం ఈ భాగంలో గుమ్మడవెల్లి మహతి 438, బంక వైష్ణవి 437, సఫియా కౌసర్ 437 మార్కులు సాధించారు. ఎంపీసీ రెండవ సంవత్సరం విభాగంలో జి. సాయికీర్తన 995, నారోజు హర్షల్ 994, గండే వర్ష 994, మార్కులతోను, బైపీసీ విభాగంలో గంద్ర శ్రీజ 991, సుఫయా తబస్సుమ్ 989 మార్కులు సాధించారు. రెజోనెన్స్ విద్యాసంస్థలు జె.ఈ.ఈ. మరియు నీట్ లాంటి జాతీయస్థాయి పోటీపరీక్షల్లో అత్యంత విలువైన ర్యాంకులతో పాటు రాష్ట్రంలోని ఇంటర్మీడియట్ విద్యా ఫలితాల్లోనూ తమదే పైచేయి అని నిరూపించారు.



ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో రెజోనెన్స్ చైర్మన్ లెక్కల రాజిరెడ్డి మాట్లాడుతూ స్థాపించిన మొదటి సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం ఎంతో క్లిష్టమైన జాతీయ స్థాయి జె.ఈ.ఈ, నీట్ పోటీపరీక్షల్లో చాలా గొప్ప ర్యాంకులు సాధిస్తూ ఐఐటి లలోను, ఎన్ ఐ టి లలోను, మెడికల్ కాలేజీలలోను సీట్లు సాధిస్తున్నారని ఆనందం వ్యక్తపరిచారు. ఇదే స్ఫూర్తితో రాబోయే జాతీయ స్థాయి పోటీ పరీక్షలైన జే.ఈ.ఈ అడ్వాన్స్ డ్ అండ్ నీట్ పోటీ పరీక్షలు మరియు టీఎస్ఈఏపిసిఈటి ఇంకా ఇతర పోటీ పరీక్షలలో అత్యంత విలువైన టాప్ ర్యాంక్స్ సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో చైర్మన్ లెక్కల రాజిరెడ్డి, డైరెక్టర్స్ లెక్కల మహేందర్ రెడ్డి, మాదిరెడ్డి దేవేందర్ రెడ్డి. జజూా లెక్కల రమ్యారాజిరెడ్డి, అకాడమిక్ డీన్ బి.యస్. గోపాలరావు,అన్ని బ్రాంచిల ప్రిన్సిపల్స్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# విద్యుత్ ఆర్టిజన్ల సమ్మెకు బిఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు:మాజీ ఎమ్మెల్యే పద్మారెడ్డి

మెదక్,ఏప్రిల్14(హైద్రాబాద్ ఎస్టేట్):విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మెదక్ విద్యుత్ డివిజన్ కార్యాలయం ముందు ఏడవ రోజైన మంగళవారం తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టివిఏఈ జెఏసి) పిలుపు మేరకు ఆర్టిజన్లు నిరవధిక సమ్మె నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే పద్మారెడ్డి మాట్లాడుతూ నిబంధనల ప్రకారం ఆర్టిజన్లకు ఏపిఎస్ఈబి సర్వీస్ రూల్స్ వర్తింపజేయాలని,2026 పిఆర్సివి,మెడికల్ లీవులు, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. గ్రేడ్ చేంజ్,పీస్ రేటు కార్మికులకు,అన్ మ్యాన్ కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పోల్ టు పోల్ కార్మికులకు న్యాయం చేయాలన్నారు. వినియోగదారులకు 24గంటలు నిరంతరాయంగా విద్యుత్ అందిస్తున్నా,తాము మాత్రం చాలీ చాలని జీతాలతో పనిచేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తెలిపారు. ఆర్టిజన్ ల పట్ల ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం విధానాలు ఒకేలా ఉన్నాయని రోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం,విద్యుత్ యాజమాన్యం కల్పించుకుని వారికి రావాల్సిన న్యాయ పరమైన అన్ని హక్కులను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మెదక్ మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్,నాయకులు మామిళ్ళ ఆంజనేయులు,కౌన్సిలర్ బట్టి ఉదయ్,మహిళా ఆర్టిజన్లు జెఏసి నాయకులు జంగం శరత్,పృథ్వీ గౌడ్,
శ్రీశైలం,శ్రీనివాస్,బి.చంద్ర భానప్ప,నాగరాజు, వెంకటచారీ,రాజుగౌడ్, మొగులయ్యా,బుస్ససత్యం గుప్తా,పోలశ్రీనివాస్,రమావత్ హరినాయక్, రమావత్ గోపాల్ నాయక్, రమావత్ పూల్యా నాయక్,



కిషన్,అశోక్,మోహన్,పరశురామ్,నర్సింలు,సుధాకర్, సాయిలు,యాదగిరి,సూర్య రమేష్,శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్,గంగారం,తదితరులు పాల్గొన్నారు. మెదక్ డివిజన్ డివిజన్ కార్యాలయం ముందు కార్మికులు వంటా వార్పు కార్యక్రమం నిర్వహించి తమ తమ నిరసనను వ్యక్తం చేశారు.

# అంబేద్కర్ లాంటి మహానుభావులు నూటికో కోటికో పుడతారు: మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

మెదక్,ఏప్రిల్14(హైద్రాబాద్ ఎస్టేట్): అంబేద్కర్ లాంటి మహానుభావులు నూటికో కోటికో ఒకరు జన్మిస్తారని అలాంటివారు మనదేశంలో జన్మించడం మన అదృష్టమని మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పేర్కొన్నారు. మండల కేంద్రమైన పాపన్నపేటలో అంబేద్కర్ 135వ జబియంతిని పురస్కరించుకుని ఆయన అంబేద్కర్ విగ్రహ దాతగా వ్యవహరించారు. అలాగే ఆయన చేతుల మీదుగా విగ్రహాన్ని ఆవిష్కరించారు . ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,అంబేద్కర్ అట్టడుగు వర్గాల వారి అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేసి నివాళులర్పించారు, అంతకుముందు పాపన్నపేట గ్రామ శివారు నుండి హనుమంతరావు ఆధ్వర్యంలో భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి,మేజర్ గ్రామపంచాయతీ పాపన్నపేట సర్పంచ్ పావని నరేందర్ గౌడ్,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు నీరుడి వెంకటేశం,మండల పరిధిలోని వివిధ గ్రామాల సర్పంచులు బంజ శ్రీశైలం, దండెం సుశీల, చెట్టు కిందిశ్రీధర్,శేఖర్,నాగరాజు, అంజయ్య,సిద్ధిరాం రెడ్డి, నిమ్మలగారి సిద్ధప్ప,కొంపల్లి పాపయ్య,యువజన నాయకులు నీరుడి ప్రదీప్ కుమార్ కుంటిగారి శివ, ప్రశాంత్,దానబాబు శీను ప్రవీణ్,ప్రశాంత్,సామిల్ బట్టి మహేందర్,తదితరులు పాల్గొన్నారు.





# భారత్‌జపాన్ విద్యా సంబంధాలకు ఐరిస్ పాఠశాల వేదిక

### జపాన్ ప్రతినిధులతో ఐరిస్ పాఠశాలలో విద్యా భాగస్వామ్య చర్చలు

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 14:-
నగరంలోని ఐరిస్ ఫ్లోరెట్స్ వరల్డ్ పాఠశాలలో సోమవారం రోజున జపాన్ విద్యా కేంద్రం, సమాచార ఫౌండేషన్ నుంచి వచ్చిన ప్రతినిధి బృందానికి ఘన స్వాగతం లభించింది. ఈ సందర్శనం భారతదేశంజపాన్ దేశాల మధ్య విద్యా రంగంలో సహకారాన్ని మరింత బలపరిచే దిశగా ముఖ్యమైన అడుగుగా నిలిచింది. ఈ బృందంలో జపాన్, భారత విద్యా, పరిశ్రమ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. వీరిలో జైకా, జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థలతో అనుబంధం ఉన్న అకిరా కురియామా, జెసీఐ సంస్థ అధ్యక్షుడు ప్రధాన కార్యనిర్వాహణ అధికారి కెప్టెన్ రాజ్ అధికారి, నియామకాల విభాగాధిపతి ఆదిత్య చప్పారియా, జపాన్ ప్రతినిధి హిరోఆకి అదాచి, హికో సంస్థ అధిపతి సుయోషి త్సుకాసా, సెటు యమాటో సంస్థ అధ్యక్షుడు కజునారి మత్సుమోటో తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఐరిస్ విద్యా సమూహానికి చెందిన నాయకులు, విద్యావేత్తలు కూడా పాల్గొన్నారు. ఐరిస్ ఫ్లోరెట్స్ పాఠశాలల సమూహ డైరెక్టర్ శ్రీనివాసులు పోలా, ఐరిస్ సమూహ ప్రధాన నిర్వాహకుడు సిరీష్ తుర్లపాటి, విద్యా మార్గదర్శకురాలు అన్నపూర్ణ చింతలూరి, పాఠశాల డైరెక్టర్ నవ్య పోలా, విద్యా వ్యాపారవేత్త హనీష్, డుపాగో సంస్థ ప్రధాన అధికారి సందీప్, సురారం ప్రాంగణ ప్రిన్సిపాల్ మీనాక్షి, సాగర్ రోడ్ శాఖ ఉప ప్రిన్సిపాల్ చారు ధింగ్రా పాల్గొన్నారు. ఈ సందర్శన ద్వారా ప్రపంచ స్థాయి విద్యా అవగాహన, సాంస్కృతిక పరస్పర సంబంధాలు, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దే దిశగా ఉమ్మడి సంకల్పం వ్యక్తమైంది. ఐరిస్ పాఠశాల విద్యార్థులకు బలమైన విద్యా పునాది, అంతర్జాతీయ దృష్టికోణం, సమగ్ర అభివృద్ధి కల్పించడంలో నిరంతరం కృషి చేస్తోంది.
ఈ సందర్భంగా డైరెక్టర్ శ్రీనివాసులు పోలా మాట్లాడుతూ, ఈ భాగస్వామ్యం విద్యార్థులకు ప్రపంచవ్యాప్తంగా అవకాశాలను అందించే మార్గాన్ని సుగమం చేస్తుందని తెలిపారు. జపాన్ దేశంలోని క్రమశిక్షణ, సృజనాత్మకత, అత్యుత్తమత వంటి విలువలు తమ విద్యా వ్యవస్థను మరింత మెరుగుపరుస్తాయని అన్నారు. అదే విధంగా జెసీఐ అధిపతి కెప్టెన్ రాజ్ అధికారి మాట్లాడుతూ, ఐరిస్ పాఠశాలతో కలసి పనిచేయడం సంతోషంగా ఉందని చెప్పారు. ఇటువంటి భాగస్వామ్యాలు విద్యార్థులకు అంతర్జాతీయ అనుభవం, నైపుణ్యాల పెంపు, సాంస్కృతిక అవగాహనలో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ సమావేశం ద్వారా జ్ఞాన మార్పిడి మరింత విస్తరించి, రాబోయే రోజుల్లో విద్యార్థుల అభ్యాస విధానాలు, విదేశీ పరిచయాలను మెరుగుపరచే కొత్త కార్యక్రమాలకు దారితీసే అవకాశాలు ఏర్పడ్డాయి.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు

హైదరాబాద్ ఎస్టేట్ మద్దిరాల (ప్రతినిధి)
ఆధునిక భారత రాజ్యాంగ నిర్మాత, అణగారిన వర్గాల ఆశాజ్యోతి, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను వివిధ గ్రామాలలో అత్యంత ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బాబాసాహెబ్ అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆయన చేసిన త్యాగాలను, అందించిన సేవలను స్మరించుకుంటూ నాయకులు మరియు కార్యకర్తలు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ: బాబాసాహెబ్ అంబేద్కర్ గారు కన్న కలలను, వారి ఆశయాలను నిజం చేస్తున్న అంబేద్కర్ జ్ఞాపకార్థం 'పంచతీర్థ' అభివృద్ధి చేయడం నుంచి, ప్రపంచమే గర్వించేలా భారీ విగ్రహాలను ప్రతిష్టించడం వరకు బిజెపి ప్రభుత్వం అగ్రభాగాన నిలిచింది. బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా మోదీ గారు బాబాసాహెబ్ అడుగుజాడల్లో నడుస్తూ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. అంబేద్కర్ ప్రసాదించిన రాజ్యాంగ ఫలాలు ప్రతి పేదవాడికి అందాలనే సంకల్పంతో, సమ్మిళిత అభివృద్ధి కోసం మనమందరం కలిసి కట్టుగా పని చేద్దాం. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు



# వివిధ గ్రామాల్లో అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

### లిఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 14:-
ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా నిర్వహించిన ఉత్సవాల్లో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పాల్గొన్నారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ చూపిన మార్గం సమాజానికి శాశ్వత దిశానిర్దేశం అని తెలిపారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్యా ప్రాధాన్యత కోసం ఆయన చేసిన కృషి ఎప్పటికీ మర్చిపోలేనిదని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను తమ జీవితాల్లో ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. దేశ నిర్మాణంలో అంబేద్కర్ పాత్ర అపూర్వమని, వెనుకబడిన వర్గాలకు హక్కులు కల్పించడంలో ఆయన చేసిన సేవలు అమూల్యమని తెలిపారు. యువత ఆయన స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని విద్యలో, ఉద్యోగాల్లో ముందుకు సాగాలని సూచించారు. సమాజంలో అసమానతలను తొలగించడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలన్నారు. అంబేద్కర్ ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకమని, సమగ్రాభివృద్ధి సాధించాలంటే ఆయన సిద్ధాంతాలను పాటించడం అత్యవసరమని పేర్కొన్నారు. సమాజంలో ఐక్యత, సౌహార్దం పెంపొందించడమే అంబేద్కర్‌కు నిజమైన నివాళి అని అన్నారు.



ఉత్సవాల సందర్భంగా పలు చోట్ల సాంస్కృతిక కార్యక్రమాలు, చైతన్య కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. బాబు జగజీవన్ రామ్ విగ్రహ ప్రతిష్టాపనకు సంబంధించిన భూమి పూజ కార్యక్రమం కూడా నిర్వహించబడింది. పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు, నాయకులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు. మొత్తం మీద ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు గౌరవప్రదంగా, ఉత్సాహభరితంగా కొనసాగాయి. ఈ కార్యక్రమాలలో నియోజకవర్గం స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అంబేద్కర్ అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహాన్ని బందీ చేశారు:

### కాంగ్రెస్ పై విరుచుకుపడిన కేటీఆర్ -బీఆర్ఎస్ హెచ్చరికతోనే సర్కార్ కళ్లు తెరిచింది

### అంబేద్కర్ విగ్రహం సాక్షిగా కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టిన కేటీఆర్-అంబేద్కర్ అంటే మాటల్లో కాదు.. చేతల్లో ఉండాలి

హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి :సెక్రటరీయేట్, దాచేపల్లి రవి తెలంగాణ రిపోర్టర్స్ ఇంచార్జి.

హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ నుండి భారీ కాన్వాయ్‌తో బయలుదేరిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మరియు ముఖ్య నేతలు హుస్సేన్ సాగర్ తీరాన ఉన్న 125 అడుగుల భారీ అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. బాబాసాహెబ్ విగ్రహానికి పూలమాలలు వేసి వారు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ఆశయాలను స్మరించుకుంటూ పార్టీ శ్రేణులు నినాదాలు చేశాయి నివాళులర్పించిన అనంతరం మీడియాతో మాట్లాడిన కేటీఆర్, ప్రపంచంలోనే అతిపెద్దదైన ఈ అంబేద్కర్ విగ్రహాన్ని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. "బోధించు, సమీకరించు, పోరాడు" అనే అంబేద్కర్ సిద్ధాంతమే పునాదిగా తాము తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని ఆయన పేర్కొన్నారు. కేవలం మాటల్లోనే కాకుండా, చేతల్లో గౌరవం చూపించాలనే ఉద్దేశంతో దళిత బిడ్డల కోసం 1000 గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేశామని, అలాగే రాష్ట్ర సచివాలయానికి బాబాసాహెబ్ పేరు పెట్టి గౌరవించుకున్నామని వివరించారు.ఇదే క్రమంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ నిప్పులు చెరిగారు. 2024 నుండి ఈ విగ్రహాన్ని బందీగా మార్చారని, తాము 14 రోజుల క్రితం హెచ్చరించిన తర్వాతే ప్రభుత్వం ఇప్పుడు అధికారికంగా వేడుకలు నిర్వహిస్తోందని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం దళిత కుటుంబాలకు రూ. 10 లక్షలు ఇచ్చి ఆదుకుంటే, కాంగ్రెస్ మాత్రం రూ. 12 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి కనీసం 12 పైసలు కూడా విదిల్చలేదని విమర్శించారు. చేవెళ్ళ ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌తో పాటు బీసీ, రైతు డిక్లరేషన్లను అమలు చేసే వరకు అంబేద్కర్ స్ఫూర్తితో తమ పోరాటం ఆగదని ఆయన స్పష్టం చేశారు.నివాళుల కార్యక్రమం అనంతరం కేటీఆర్ మరియు ఇతర ప్రజాప్రతినిధులు విగ్రహం కింది భాగంలో ఉన్న భవనంలోని మ్యూజియంను సందర్శించారు. అక్కడ ఏర్పాటు చేసిన అంబేద్కర్ జీవిత విశేషాలను మరియు చారిత్రక ఘట్టాలను వారు ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో పార్టీకి చెందిన ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## ప్రపంచం గర్వించదగ్గ మేధావి అంబేద్కర్

హైదరాబాద్ ఎస్టేట్ మద్దిరాల (ప్రతినిధి) యావత్తు ప్రపంచం గర్వించదగ్గ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మండలంలోని వివిధ గ్రామాల నాయకులు అన్నారు. మంగళ వారం మండల కేంద్రంలోని లయన్స్ క్లబ్ అధ్యక్షులు దుగ్యాల రవీందర్ రావు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి ఆయన జయంతినిపురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన గొప్ప మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ దేశంలో కొనసాగుతున్న అస్పృశ్యత, అంటరానితనానికి వ్యతిరేకంగా ఆనాడే పోరాటం నడిపిన ఉద్యమ సూర్యుడు అని గుర్తు చేశారు. అంటరాని వారు పాఠశాల లోకి ప్రవేశం లేని నాడే తరగతి గది బయట కూర్చుని విద్య నేర్చుకొని ప్రపంచ దేశాలలో ఉన్నత చదువులు చదివి ప్రపంచంలోనే అతి పెద్ద చదువులు చదివిన అంబేద్కర్ ప్రపంచంలో ఓ గొప్ప మహనీయుడు గా మారారని చెప్పారు. అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారమే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిందని పేర్కొన్నారు. అంబేద్కర్ జీవితాన్ని ఈ తరం యువత స్ఫూర్తిగా తీసుకొని నిరక్షరాస్యత లేని దేశంగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## అంబేద్కర్ జయంతి వేడుకలు తెలంగాణ జాగృతి కార్యాలయంలో నిర్వహణ

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 14:-
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను తెలంగాణ జాగృతి కార్యాలయంలో ఘనంగా నిర్వహించామని తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి గౌరవప్రదంగా నివాళులు అర్పించామని చెప్పారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దూగంట్ల నరేష్, రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షుడు రాము యాదవ్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు రామిడి వెంకట్ రెడ్డి, మహిళా విభాగం నాయకురాళ్లు పాల్గొన్నారని వివరించారు. అందరం కలిసి అంబేద్కర్ సేవలను స్మరించుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి దిక్సూచి వంటి రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. కుల నిర్మూలన, సామాజిక సమానత్వం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి అనన్యమని స్పష్టం చేశారు.
అంబేద్కర్ ఒక వర్గానికి మాత్రమే పరిమితమైన నాయకుడు కాదని, యావత్ భారతదేశ గర్వకారణమని చెప్పారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించడమే ఆయన లక్ష్యమని తెలిపారు. "చదువుకో, సమీకరించు, పోరాడు" అనే నినాదంతో బలహీన వర్గాల్లో చైతన్యం నింపారని గుర్తుచేశారు.
అంబేద్కర్ అందించిన రాజ్యాంగ ఫలాల వల్లే నేడు దేశ ప్రజలు స్వేచ్ఛా వాయువులను పీల్చుకుంటున్నారని పేర్కొన్నారు. తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కవితమ్మ సూచనలతో సంస్థ ఎల్లప్పుడూ అంబేద్కర్ చూపిన సామాజిక న్యాయం, సమానత్వ మార్గంలోనే ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు.
యువత అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించామని, ఇందులో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు



## భారతీయ జనతా పార్టీ ఆదిభట్లలో అంబేద్కర్ జయంతి వేడుకలు

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 14:-
రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలో భారత రాజ్యాంగ శిల్పి భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. మున్సిపాలిటీ అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి నాయకత్వంలో జరిగిన ఈ వేడుకలు కొంగర, ఆదిభట్ల, ఎంపీ పటేల్ గూడా, రాందాస్ పల్లి, చింతపల్లి గూడా గేట్ ప్రాంతాల్లో ఏర్పాటు చేయబడ్డాయి.ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి యెలిగపల్లి నారాయణ యాదవ్, మాజీ జిల్లా కార్యదర్శి పొట్టి రాములు, లక్ష్మీపతి, రామగళ్ళ నరసింహ, మనోహర్ లాల్, దండు ప్రభాకర్ గౌడ్, హరి శంకర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, దేవదాసు, డొంకని ఈశ్వర్ గౌడ్ తదితరులు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు అర్పించి నివాళులు ఘటించారు.అలాగే నిరంజన్ గౌడ్, యాదయ్య, క్రాంతి, మహిళామోర్చా అధ్యక్షురాలు బి.శ్రీదేవి సహా పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అంబేద్కర్ ఆలోచనలు సమాజానికి మార్గదర్శకమని, ఆయన చూపిన దారిలోనే ముందుకు సాగాలని నేతలు పిలుపునిచ్చారు



## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ పారిశుభ్ర కార్మికులకు గౌరవ సత్కారం..బద్దం ప్రేమ్ మహేశ్వరెడ్డి

హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి :దిల్సుఖ్నగర్ దాచేపల్లి రవి
భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా బీజేపీ గడ్డిఅన్నారం డివిజన్ దళిత మోర్చా అధ్యక్షులు మహేందర్ రాజు మరియు లోకేష్ ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని పలు చౌరస్తాలలో జయంతి వేడుకలు, అన్నదానం కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి గారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. డాక్టర్ అంబేద్కర్ గారి ఆశయాలు, సామాజిక న్యాయం, సమానత్వం, విద్యా ప్రాధాన్యత వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.అనంతరం జిహెచ్ఎంసి పారిశుభ్ర కార్మికుల కాళ్లు కడిగి, వారిని శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేశారు. రోజువారీగా నగర పరిశుభ్రత కోసం కష్టపడుతున్న వారి సేవలు అమూల్యమని కొనియాడుతూ, వారి సంక్షేమం కోసం ఎల్లప్పుడూ తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం డివిజన్ అధ్యక్షులు దాసరి జయ ప్రకాష్, బీజేపీ సీనియర్ నాయకులు చిలకూరి రామ్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, వెంకటేష్ చారీ, శ్రీధర్ రెడ్డి, శ్రవణ్, కేశవ్, సిరి రెడ్డి, ఒట్టే రాజు, బాబు చౌదరి, బీష్మ చారీ, రత్నం, సతీష్, మణిదీప్, వివేక్ చారీ, హరీష్ రాహుల్, దినేష్, శ్రీనివాస్ యాదవ్, వినోద్, సిద్ధు, గిరీష్, నరేందర్, రఘునందన్ జోషి, టీంకు, పవన్, రాము మరియు తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాం:



### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ.

నరసరావుపేట ఏప్రిల్ 14
సమ సమాజాన్ని నిర్మించాలని కలలు కన్న అంబేద్కర్ ,తీవ్ర వివక్ష, అసమానతలను ఎదొర్కొని ఉన్నత చదువులు చదివి ప్రపంచమేధావిగా ఎదిగిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ అన్నారు. మంగళవారం నాడు ఆమె డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకొని నరసరావుపేట లోని అంబేద్కర్ విగ్రహానికి సిపిఐ పల్నాడు జిల్లా సమితి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ సాంఘిక, ఆర్థిక, రాజకీయ అసమానతలు లేని సమ సమాజాన్ని నిర్మించాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కలలు కన్నారని ప్రజలందరూ ఉన్నత చదువులు చదివి జ్ఞానం సంపాదించడం ద్వారా ఈ దేశం అభివృద్ధి చెందుతుందని, బడుగు బలహీన వర్గాలకు, మహిళలకు న్యాయం జరగాలంటే అన్ని రంగాలలో దళితులకు, బలహీన వర్గాలకు, మహిళలకు రిజర్వేషన్లు అవసరమని భావించారని, అందరికీ ఓటు కల్పించడం, ప్రజాస్వామ్య పరిపాలనలో అందరూ భాగస్వామ్యం అవ్వాలని భారత రాజ్యాంగంలో అనేక హక్కులు పొందుపరిచారని అన్నారు.

నేటి పాలకులు రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసి మనువాదాన్ని ప్రవేశ పెట్టడానికి కుట్రలు చేస్తున్నారని, ప్రజాస్వామ్య వాదులు లౌకిక శక్తులు యావత్ దేశ ప్రజలందరూ భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవడానికి ఐక్యంగా కృషి చేయాలని అన్నారు. గతంలో రాజ్యాంగ సవరణ ద్వారా సిక్కులను బౌద్ధులను రిజర్వేషన్లకు అర్హులుగా చేర్చడం జరిగిందని, కానీ ఇటీవల సుప్రీంకోర్టు దళిత క్రైస్తవులను రిజర్వేషన్ పొందటానికి అర్హత లేదని తీర్పు చెప్పడం అన్యాయమని, రాజ్యాంగాన్ని సవరణలు చేసి దళిత క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్ వర్తించే విధంగా చేయాలని అన్నారు. ఇటీవల కాలంలో దేశంలో దళితులు, క్రైస్తవులు, ముస్లింలపై దాడులు, అత్యాచారాలు పెరిగిపోయాయని తక్షణమే వాటిని నివారించడానికి చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. మన రాష్ట్రంలో కూడా డిప్యూటీ స్పీకర్ గా ఉన్న రఘురామకృష్ణమరాజు రాజకీయాలకు అతీతంగా రాజ్యాంగాన్ని అమలు చేస్తామని, దేశ సార్వభౌమాత్వాన్ని కాపాడతామని ప్రమాణం చేసి ఇప్పుడు వివిధ కులాలు మతాల మధ్య చిచ్చు పెట్టి, వివక్షతను చూపిస్తున్నారని ఓట్ల రాజకీయమే దీనికి ప్రధాన కారణమని అన్నారు.రాజకీయాలు చేయదలచుకుంటే డిప్యూటీ స్పీకర్ పదవికి రాజీనామా చేయాలని ఆమె డిమాండ్ చేశారు.క్రైస్తవ చర్చిలకు అనుమతులు ఉన్నాయో లేదో నోటీసులు జారీ చేయటం రాజ్యాంగాన్ని ఉల్లంఘించడమేనని, ఏ మతం వారైనా మత ప్రచారం చేసుకోవచ్చని, మతం అనేది వ్యక్తిగతం అని ఎవరిష్టం వచ్చినవారు ఆ మతాన్ని ఆచరించవచ్చని రాజ్యాంగంలో స్పష్టంగా చెప్పడం జరిగిందని అన్నారు. ఎప్పటికైనా కులమత ఘర్షణలు పెరగకుండా మతసామరస్యాన్ని పెంపొందించాలని అన్నారు.ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఉదాసీన వైఖరి అవలంబిస్తే భవిష్యత్తులో మానవుల మధ్య మారణ హోమం జరిగే అవకాశం ఉందని తక్షణమే మత ఘర్షణలు రెచ్చగొట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ సహాయ కార్యదర్శులు షేక్ హుస్సేన్, కాసా రాంబాబు, వినుకొండ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఉలవలపూడి రాము, గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.శ్రీను నాయక్, గురజాల నియోజకవర్గ కార్యదర్శి రమణా రెడ్డి, ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు కొమెర వెంకటరావు, నరసరావుపేట నియోజకవర్గ కార్యదర్శి చక్రవరం సత్యనారాయణ రాజు, చిలకలూరిపేట నియోజకవర్గ కార్యదర్శి తాళ్లూరు బాబురావు,మహిళా సంఘం జిల్లా నాయకురాలు చెరుకుపల్లి నిర్మల, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యం.సుబ్బారావు, షేక్ సుభాని, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి బైరా పట్నం రామకృష్ణ,సత్తెనపల్లి నియోజకవర్గ కార్యదర్శి ముసునూరి రమేష్ బాబు,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మేకపోతుల నాగేశ్వరరావు,బి.రాంబాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు

## రాజ్యాంగ పరిరక్షణకు మార్గదర్శకుడుడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఉత్సవ కమిటీ సభ్యుడు గట్టు శ్రీనివాస్

హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి మహేశ్వరం
అంబేద్కర్ గారి 135వ జయంతి ఉత్సవాల్లో
మహేశ్వరం నియోజకవర్గం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బడంగ్ పేట్ సర్కిల్ లో గల బడంగ్ పేట్ డివిజన్ లోని బడంగ్ పేట్ గ్రామంలో ఉత్సవ కమిటీ సభ్యులు గట్టు శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 135 వ జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు...ఈ యొక్క కార్యక్రమానికి అడిగం విజయ్ వర్ధన్, విజేందర్ (బిట్టు )గారు అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గట్టు శ్రీనివాస్ గారు మాట్లాడుతూ అంబేద్కర్ గారు భారతదేశానికి సామాజిక న్యాయం, సమానత్వం, రాజ్యాంగ పరిరక్షణకు మార్గదర్శకుడని అన్నారు.
అంబేద్కర్ గారి ఆశయాలు ప్రతి భారతీయుడి జీవితంలో ప్రతిబింబించాలి అని ఆయన పేర్కొన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధికి అంబేద్కర్ గారు చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు



# దుష్ప్రచారాలకు గట్టి సమాధానం, అభివృద్ధితోనే ప్రజల తీర్పు:

## ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 14:–
రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం : ఇటీవలి రోజుల్లో ప్రతిపక్ష నాయకులు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా ఆధారరహితమని, అబద్ధాలను పదే పదే చెప్పడం ద్వారా అవి నిజాలు కావని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం మున్సిపల్ కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతిపక్షానికి చెందిన కొందరు నేతలు రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి, తన కుటుంబ సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకరమని పేర్కొన్నారు. సామాజిక మాధ్యమాలు, కొన్ని పత్రికల ద్వారా జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రజలకు నిజాలు తెలియజేయాలనే ఉద్దేశంతోనే ఈ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. తమ పాలనలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి అసహనం వ్యక్తం చేస్తూ ప్రతిపక్ష నాయకులు నిరాధార విమర్శలకు దిగుతున్నారని విమర్శించారు. గతంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ రైతుల ప్రయోజనాలను కాపాడామని, కొన్ని ప్రాజెక్టుల విషయంలో వస్తున్న ఆరోపణలు అసత్యమని స్పష్టం చేశారు. తన వ్యక్తిగత విశ్వాసంతో నిర్మిస్తున్న ఆలయంపై కూడా విమర్శలు చేయడం సరైంది కాదని, ప్రజల విశ్వాసాలను గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. ఆలయం నిర్మాణం పూర్తిగా పారదర్శకంగా, ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగుతోందని వివరించారు.

గత పాలనలో జరిగిన భూముల అక్రమాలపై విచారణ జరిపి, ప్రభుత్వానికి చెందిన భూములను తిరిగి స్వాధీనం చేసుకుని పేదలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. భవిష్యత్తులో ఇళ్ల నిర్మాణం వంటి సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు.

ఇబ్రహీంపట్నం ప్రాంత అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని, ఇప్పటికే మౌలిక వసతులు, వైద్య సేవలు,



ప్రభుత్వ భవనాల పూర్తి వంటి పనులకు భారీగా నిధులు కేటాయించామని తెలిపారు. ప్రజల మద్దతుతోనే ఈ మార్పులు సాధ్యమయ్యాయని అన్నారు. ప్రతిపక్షాలు ఆరోపణలతో కాకుండా పనితీరుతో ప్రజలను ఆకట్టుకోవాలని సూచిస్తూ, తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మరని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పే తుది నిర్ణయమని, అభివృద్ధే తమ బలం అని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొ

# డా. బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు కట్టుబాటు అవసరం






హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 14:–
ఇబ్రహీంపట్నం ప్రాంతంలోని పాషా, నరహరి స్మారక కేంద్రంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు సమర్పిస్తూ నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో కూడా ఘనంగా స్మరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ, డా. బి.ఆర్. అంబేద్కర్ సమాజంలో సమానత్వం, న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. అంబేద్కర్ చూపిన మార్గం అన్ని వర్గాల అభివృద్ధికి దారితీసే దిశగా ఉండాలని, ముఖ్యంగా అణగారిన వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడం అత్యవసరమని అన్నారు. ఓటు హక్కు ప్రాధాన్యత, సమాన అవకాశాల కల్పన, సమాజంలో సమతుల్యత నెలకొల్పడం వంటి అంశాలు అంబేద్కర్ ఆలోచనల మూల సూత్రాలని వివరించారు. ప్రస్తుతం రాజ్యాంగం అందించిన హక్కులు పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని, కేంద్ర ప్రభుత్వం వాటిని పక్కన పెట్టి ఆర్థిక వనరులను ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తున్నదని విమర్శించారు. కులం, మతం, ప్రాంతాల ఆధారంగా ప్రజలను విభజించే విధానాలు పెరుగుతున్నాయని, సహజ వనరులను కార్పొరేట్ సంస్థలకు అప్పగించడం వల్ల సామాన్య ప్రజల హక్కులు దెబ్బతింటున్నాయని అన్నారు. పెద్ద మొత్తంలో భూములను ఆదాని, అంబానీ వంటి కార్పొరేట్ శక్తులకు కేటాయించడం కూడా దీనిలో భాగమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి సామెల్, జిల్లా కమిటీ సభ్యులు పి జగన్, ఇబ్రహీంపట్నం మున్సిపల్ కార్యదర్శి చింతపట్ల ఎల్లేశ, రైతు సంఘం మండల కార్యదర్శి సిహెచ్ ముసిలయ్య, కెవిపిఎస్ మండల కార్యదర్శి ఎం ఆనంద్, సిపిఎం మండల నాయకులు పురుషోత్తం, బండి సత్తన్న, మండల విజయ్, పి కృష్ణ, దాసు, రజక్ పాషా తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 14:–
రంగారెడ్డి జిల్లా: డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ట్యాంక్ బండ్ వద్ద ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి హాజరై అంబేద్కర్ విగ్రహం, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్తగా సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడిన మహానుభావుడని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గం సమానత్వం, విద్య, స్వాభిమానం వంటి విలువలపై ఆధారపడి ఉందని అన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అలాగే, విద్య ద్వారానే సామాజిక మరియు ఆర్థిక పురోగతి సాధ్యమని, యువత అంబేద్కర్ బాటలో నడిచి ఉన్నత లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ సూచించారు. డాక్టర్ అంబేద్కర్ దూరదృష్టి వల్లే భారతదేశం ప్రజాస్వామ్య, సమానత్వం ఆధారిత దేశంగా ఎదిగిందని, రాజ్యాంగ విలువలను ప్రతి ఒక్కరూ గౌరవించి ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి రామరావు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు -శాఖ మంత్రి వర్యులు అడ్లూరీ లక్ష్మణ్ గారు వికలాంగుల ఆత్మ బంధువులు వికలాంగుల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ముట్టినేని వీరయ్య...

హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి,రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు
దాచేపల్లి రవి తెలంగాణ రిపోర్టర్స్ ఇంచార్జి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు గా ప్రమాణం స్వీకారం చేసిన తర్వాత మొదటి సంతకం వికలాంగుల సోదరి రజిని కి ఉద్యోగం ఇవ్వడానికి చేశారు, తొలిముద్ద వికలాంగుల కే ఇచ్చి తన మొదటి ప్రాధాన్యత వికలాంగుల కే అని ...శాఖా మాత్యులు గా బాధ్యతలు స్వీకరించిన మరుక్షణమే అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ గారు మొదటి సంతకం వికలాంగుల సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ పై చేసి



వికలాంగులు స్వయం సమృద్ధి సాధించి ఆర్థిక ప్రగతి లో ముందుకు వెళ్ళాలి అని ఆకాక్షించారు .... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం- వికలాంగుల సంక్షేమ ప్రభుత్వం కల్వకుర్తి నియోజకవర్గం లో 4 మండలాలకే 18 స్కూటీలు వికలాంగుల కి అందించిన గొప్ప చరిత్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారిది ట్రై మోటరైజ్డ్ స్కూటీ లు, బ్యాటరీ వీల్ చైర్లు, బ్యాటరీ ట్రై సైకిళ్ళు, లాప్టాప్ లు&ఇతరత్రా పరికరాలు పంపిణీ కార్యక్రమంలో యమ్ యల్ ఏ కసిరెడ్డి నారాయణ రెడ్డి గారితో కలసి పాల్గొని వికలాంగుల సంక్షేమ ముకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చేస్తున్న అనేక సంక్షేమ కార్యక్రమాలను తెలంగాణ వికలాంగుల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ముట్టినేని వీరయ్య వివరించడం జరిగింది

# భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహా మేధావి అంబేద్కర్

## -దళిత నాయకుడు చిప్పలపల్లి యాదగిరి





హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి ఎల్బీనగర్
హైదరాబాద్ :ఎ దీ నగర్ చౌరస్తాలో భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా అడ్డగూడూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ గారి విగ్రహానికి దళిత నాయకుడు చిప్పలపల్లి యాదగిరి ఆధ్వర్యంలో నాయకులుపూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు . ఈ సందర్భంగా చిప్పలపల్లి యాదగిరి మాట్లాడుతూ భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించి మానవాళికి ఒక దిక్సూచిగా మారాడని కొనియాడారు . ఆప్పటినుండి ఈ దేశంలో అంటరానితనం అస్పృశ్యతకు వ్యతిరేకంగా పోరాటం నడిపిన ఉద్యమ సూర్యుడుగా కీర్తి గడిచాడని గుర్తు చేశారు . మానవాళి మనుగడకు ఒక దిక్సూచిగా మారాడని ముఖ్యంగా దళితులకు సమాజంలో హక్కులు దక్కే విధంగా రాజ్యాంగాన్ని నిర్మించిన దాతగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చరిత్ర పుటలలో ఉన్నత స్థానాన్ని పొందారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నకిరేకంటి శ్రీకాంత్ , ముత్యాల విష్ణువర్ధన్ , కురుమేటి సురేష్ , రోడ్డ నాగరాజు , చెడె సైదులు , చిప్పలపల్లి సురేష్, జీడీ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ముషీరాబాద్ నియోజకవర్గం లో అంగరంగ వైభవంగా జరిగాయి నియోజకవర్గ బిజెపి నాయకులు ఆయన విగ్రహాలకు చిత్రపటాలకు ఘనంగా నివాళులర్పించారు

హైదరాబాద్ ఎస్టేట్ (ప్రతినిధి)
భారత రాజ్యాంగ నిర్మాత, మహా మనీషి డాక్టర్ బాబాసాహెబ్ భీమరావు అంబేద్కర్ 135.వ జయంతి వేళలో బండ మైసమ్మ నగర్ లో స్థానిక నాయకులు వెంకటస్వామి ఆధ్వర్యంలో చిత్రపటానికి నివాళులు అర్పించాము మరియు ఇందిరా పార్క్ చౌరస్తా దగ్గర బీజేపీ సీనియర్ నాయకులు వెంకటేష్ ఏర్పాటు చేసిన చిత్రపటాలకు నివాళులర్పించడం జరిగింది మరియు కవాడిగూడ డివిజన్ ఉన్ని కోట దగ్గర డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో జిల్లా నాయకులు తోలుపునూరి రమేష్ గౌడ్, సిరిమల్లె ప్రేమ్ కుమార్ కలిసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన బీజేపీ నాయకుడు తోలుపునూరి రమేష్ గౌడ్, “డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గొప్ప సంస్కృతికారుడు, అసాధారణ నాయకుడు, అత్యంత విద్వాంసుడు. బడుగు వర్గాల ఆశాజ్యోతి, సమాజ సంస్కరణకు మార్గదర్శకులవారు. ఆయన జీవితం మాకు ఎల్లప్పుడూ ప్రేరణ“ అని ప్రశంసించారు. ఆయన మాటలు సభ్యులందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి బీజేపీ నాయకులు వెంకటస్వామి మరియు,బండ మైసమ్మ బస్తీ నాయకులు, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అంబేద్కర్ సిద్ధాంతాలు, భారత రాజ్యాంగ రూపకర్తగా ఆయన సేవలను గుర్తుచేసుకుని అందరూ ఐక్యంగా నివాళులర్పించారు. ఈ జయంతి కార్యక్రమం బడుగు వర్గాల ఉద్ధరణ, సామాజిక న్యాయం అంటేనే అంబేద్కర్ గారని మరోసారి గుర్తు చేసింది.

తెలంగాణ రాష్ట్రశీ లో నగరంలో అంబేద్కర్ ఆదర్శాలు మరింత బలపడి, స్థానిక సమాజంలో సానుకూల ప్రభావం చూపనుందని నాయకులు అన్నారు



# ట్రంప్‌నకు మోదీ ఫోన్..

## -40 నిమిషాలపాటు సంభాషణ

హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్, ప్రతినిధి :న్యూఢిల్లీ
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ప్రధాని మోదీ ఫోన్‌లో సంభాషించారు. దాదాపు 40 నిమిషాల పాటు మాట్లాడుకున్నట్లు తెలుస్తోంది. అమెరికా–ఇరాన్ మధ్య శాంతి చర్చలు విఫలం కావడం, పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు మరింత తీవ్రమైన వేళ వీరి సంభాషణ ప్రాధాన్యం సంతరించుకుంది.






